జయశంకర్ సార్ పోరాటం చిరస్మరణీయం

తిరుమలగిరిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేశ్, సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్



న్యూ బోయిన్‌పల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి

బొల్లారం, జూన్ 21 : తెలంగాణ సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో నిమగ్నమవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేశ్ అన్నారు. శనివారం జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి బీఆర్ఎస్ కార్యాలయంలో సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్, కార్యకర్తలతో కలిసి సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో కుర్ర శివ యాదవ్,శరత్ పాల్గొన్నారు

బోయిన్‌పల్లిలో.. జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్‌పల్లిలోని సార్ విగ్రహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసింహారావు, హాసిన్ ఖాన్, శ్రీ నివాస్, ఓం ప్రకాశ్‌యాదవ్, శ్రీనివాస్ ముదిరా జ్, మధు, శ్రీధర్ నరేందర్, మోహన్ పాల్గొన్నారు

సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని తార్నాక డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర నాగరాజు పిలుపునిచ్చారు. ప్రొ. జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని తార్నాకలో నిర్వహించారు. సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సార్ విద్యార్థి జీవితం నుంచే చూశారని, వేదిక లపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి నినదించారని గుర్తు చేశారు. జయశంకర్ సార్ సిద్ధాంత కర్తగా తెలంగాణ ప్రజల గుండెల్లో వేసిన ముద్ర చెరగనిదని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో సార్ సూచనలు, సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సునీల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణస్వామి, లింగం, మహేశ్, శంకర్, మధు, డెంజిల్, యాదగిరి, ప్రదీప్ పాల్గొన్నారు.

అడ్డగుట్ట : జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కార్పొరేటర్ కార్యాలయం వద్ద సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని కండ్లకు కట్టినట్టుగా వివరించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడని కార్పొరేటర్ తెలిపారు.

బన్సీలాల్ పేట్, జూన్ 21 : తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం న్యూ బోయిగూడలోని సార్ విగ్రహానికి బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ కే హేమలత పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్ రాజు, ఉద్యమ నాయకులు రాజేందర్, విజయశంకర్, దేశపాక శీను, దేవేందర్, కుమార్ యాదవ్, అనిల్, కుషాల్, సురేశ్, పాల్గొన్నారు. జై తెలంగాణ అని నినాదాలు చేశారు.

జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోయిగూడలో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ హేమలత

జయశంకర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

కొత్త రేషన్ కార్డులు అందజేయాలి

అడ్డగుట్ట : అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ చాముండేశ్వరిని శనివారం సీపీఎం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దరఖాస్తులు తీసుకున్నది.. కానీ ఎంక్వయిరీ పేరుతో కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 23న సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జోన్ కన్వీనర్ అజయ్‌బాబు, మల్లేశ్ , రేణుక, రాజు, పాషా పాల్గొన్నారు.

ఆల్ ఇన్ వన్ సౌండ్ సిస్టం అందజేత

అడ్డగుట్ట : చిలకలగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రార్థన చేసుకోవడానికి ఆల్ ఇన్ వన్ సౌండ్ సిస్టంను శనివారం సంఘ సేవకుడు నాగులూరి సాయిబాబా హెచ్ఎం మల్లికార్జున్ రెడ్డికి అందజేశారు. చిలకలగూడకు చెందిన సంఘ సాయిబాబాను హెచ్ఎం అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య

బొల్లారం : పురుగులమందు తాగిన వ్యక్తి పొందుతూ మృతి చెందిన ఘటన శనివారం బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై నాగేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాపూజీ నగర్‌కు చెందిన కిరణ్‌కుమార్ గౌడ్(31) వివాహితుడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పుల బాధతో ఐదు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పనులు సకాలంలో పూర్తిచేయాలి

నీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావని, ముఠా జై సింహ

చిక్కడపల్లి, జూన్ 21: అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులకు ఆదేశించారు. గాంధీనగర్ డివిజన్‌లో శనివారం నేతాజీ నగర్, ఎస్ఆర్టీలో రూ.18 లక్షలతో నూతన నీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, యువ నాయకుడు ముఠా జై సింహలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, వినయ్ కుమార్, బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేశ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేశ్, శ్రీకాంత్ , పున్న సత్యనారాయణ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, గడ్డమీద శ్రీనివాస్, ఎస్టీ ప్రేమ్, దేవయ్య, జూంగిర్, జి.వై . గిరి, కిరణ్ కుమార్, వెంకటేశ్, హనుమంతు, విఠల్, యాది, సంతోష్, సాయి చాణిక్య రెడ్డి, సంతోష్, సాయి, పాండు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ముషీరాబాద్ : అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్ ఎస్‌పీఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహ, కడప సురేందర్, అనురాధ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

చిక్కడపల్లి, జూన్ 21: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌మార్ గౌడ్ కలిసి తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, కళాకారులు, విద్యార్థులు, ఉద్యమకారులకు ప్రభుత్వం చేయూతని ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.30,000 పెన్షన్, హెల్త్ కార్డ్, ఉచిత బస్ పాస్,100 ఎకరాల్లో స్మృతివనం, సబ్సిడీతో కూడుకున్న రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పి. తుల్జా, ఏవీ రావు, శంకర్, ప్రవీణ్, ప్రసాద్, అంజలి, లావణ్య, సుచరిత, లలిత పాల్గొన్నారు.

నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ధర్నా



రైల్వే దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న రైల్వే లోకో పైలెట్లు

అడ్డగుట్ట : వైద్యుల నిర్లక్ష్యంతోనే లోకో పైలట్ మృతి చెందాడని లాలాగూడ రైల్వే దవాఖాన ఎదుట రైల్వే లోకో పైలట్లు శనివారం సాయంత్రం ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే.. సనత్‌నగర్‌కు చెందిన మోనోకుమార్ (29) రైల్వే లోకో పైలట్. ఇతనికి భార్య, రెండేళ్ల కూతురు ఉన్నది. వారం రోజులుగా మోనోకుమార్ స్వల్ప జ్వరంతో బాధపడుతున్నాడు. 19 న సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో జాయిన్ చేయించారు. డెంగ్యూ అని తేలడంతో 21న ఉదయం 9 గంటల ప్రాంతంలో లాలాగూడలోని కేంద్రీయ రైల్వే దవాఖానలో అడ్మిట్ చేశారు. ఆరోగ్య పరిస్థితి బాగా లేదని తెలుసుకున్న వైద్యులు అపోలో, యశోద దవాఖానకు తరలించారని కుటుంబ సభ్యులకు సూచించారు. ఉన్నట్టుండి ఏం జరిగిందో తెలియదు కానీ మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రైల్వే దవాఖానలోలో చికిత్స పొందుతున్న మోనో కుమార్ మరణించాడు. మృతి విషయాన్ని తెలుసుకున్న రైల్వే లోకో పైలట్ ఉద్యోగులు లాలాగూడ రైల్వే దవాఖాన వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. వైద్యులు సకాలంలో చికిత్స అందించకపోవడంతో మోనో కుమార్ మృతి చెంది ఉంటాడని ధర్నాకు దిగారు.

యోగ నిత్యజీవితంలో భాగం కావాలి

ఇందిరాపార్కులో యోగా చేస్తున్న భారతీయ యోగా సంస్థాన్ సభ్యులు

ముషీరాబాద్, జూన్ 21 : విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు డా.జగన్ మోహన్ సమన్వయంలో యోగా దినోత్సవాని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రధానాచార్యులు డా. కె. ప్రభు పాల్గొన్నారు. మనసు, శరీరాన్ని ఏకం చేసేది యోగ అని అన్నారు. విద్యార్థులు యోగాను నిత్యం పాటించడం ద్వారా ఏకాగ్రతను సాధించి లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి : బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లా కళాశాల, ఎన్ఎస్ఎస్, యూనిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు యోగ ఆసనాలు చేశారు.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. సృజన , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొల్లారం :ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి యోగా ఉపయోగపడుతుందని బోయిన్‌పల్లి సెయింట్ పీటర్ పాఠశాల ప్రిన్సిపాల్ టీఏ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు యోగాసానాలతో ప్రదర్శనలు చేపట్టారు. ప్రిన్సిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యకరమైన, సుఖవంతమైన ప్రభావంతమైన జీవితాన్ని సాగించవచ్చని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

జాతీయమేధో దివ్యాంగుల సాధికారత సంస్థ కేంద్రంలో..

బోయిన్‌పల్లిలోని జాతీయమేధో దివ్యాంగుల సాధికారత సంస్థ కేంద్రంలో యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో యోగ ప్రదర్శన చేశారు. డైరెక్టర్ బి.వి.రామ్ కుమార్ మాట్లాడుతూ .. ఆరోగ్యకరమైన జీవితానికి యోగ దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితాలలో యోగా చేయాలని సూచించారు.

ఉస్మానియా యూనివర్సిటీ : యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీలోని కేంద్ర విద్యాశాఖ ఆధీనంలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ – సదరన్ రీజనల్ సెంటర్ లో వేడుకలు జరుపుకున్నారు. సెంటర్ డైరెక్టర్ ప్రొ. బి. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి వాక్ నిర్వహించారు. ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి శిక్షకుడిగా మారి సిబ్బందితో యోగా చేయించారు. దేశంలో 70 శాతం యువత ఉందని, వాళ్లు చెడు మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు యోగా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆస్తులను కూడబెట్టుకోవడంలో శ్రద్ధ చూపుతూ నిజమైన ఆస్తి ఆరోగ్యం అనే విషయం మర్చిపోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ జాకబ్ కళ్లె, సెంటర్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మేడిబావి ఆర్య సమాజ్ లో విద్యార్థులు పెద్ద ఎత్తున యోగ చేశారు.

శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం..

చిక్కడపల్లి : యోగా దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లిలోని పీపుల్స్‌పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ హాజరుకాగా, శ్రీ డివైన్ పవర్ యోగా సెంటర్ స్థాపకులు యోగాగురు దేవన్ శిక్షణలో ఆసనాలు వేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..యోగా శారీరక, మానసిక , ఆధ్యాత్మిక శ్రేయస్సు అందించే ప్రాచీన అభ్యాస మని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎ.వినయ్ మార్, డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్‌కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయిచంద్, దామోదర్, శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు, సత్తి రెడ్డి, సురేశ్‌రాజు, సత్యం, సత్యేంధర్, సంయుక్తా రాణి , పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నండూరి శ్రీనివాస్, వి.వి.సుబ్బారావు, రజినీకాంత్, అఖిలేశ్ , ఆంజనేయులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలోని సెయింట్ పీటర్ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీఎస్ఎస్ఆర్ ఉద్యోగులు

కవాడిగూడ : భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కులో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువు డాక్టర్ సరోజినీ రామారావు, శ్రీలత, రాజేంద్ర కుమార్, డాక్టర్ గీత, డాక్టర్ హిప్నో కమలాకర్, తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ జీవన పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యులవలె నేటి యువత ఉన్నారన్నారు. శరీరక, మనసిక వత్తిళ్ళను అధిగమించేందుకు యోగా ఒక గొప్ప సాధనమని చెప్పారు. శారీరక మానసిక వత్తిడి దూరం చేసేందుకు యోగా ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. యోగాతో మనిషి వ్యక్తిత్వ వికాసం, ఆత్మ నియంత్రణ సాధించగలడని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోధ, పద్మజ, అనిత, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, రాజేంద్రకుమార్, ప్రకాష్, రాజానరసింహ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ సుధాకర్‌యాదవ్, శ్రీనివాస్, సాయిరెడ్డి, నరేంద్రలతో పాటు విద్యార్థులు, మహిళలు పాల్గొని యోగాసనాలు, ప్రాణాయామం చేశారు.

యోగ సాధనలో మాజీ మిస్ ఇండియా

అమీర్‌పేట, జూన్ 21 : యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేటలోని కంట్రీ క్లబ్‌లో ‘ వన్ ఎర్త్ , వన్ హెల్త్ గ్లోబల్ ’ అంశంతో యోగా సాధన జరిగింది. కంట్రీ క్లబ్ సీఎండీ వై.రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మిస్ ఇండియా, అంతర్జాతీయ యోగా ట్రైనర్ సిమ్రాన్ అహుజా క్లబ్ ప్రతినిధులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు. యూఎస్ వంటి అగ్రదేశాల్లో యోగా భాగమైందని, అధునాతన ఫిట్నెస్ వ్యాయామాలకు బదులుగా వివిధ దేశాల్లో యోగాను అనుసరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

యోగా డే లో పాల్గొన్న విద్యార్థులు

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ మేధో దివ్యాంగుల సాధికారత సంస్థ డైరెక్టర్ బి.వి.రామ్ కుమార్